విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 5 ఏప్రిల్ 2024 8పేజీలు

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను

మేనిఫెస్టోలో పెట్టాలి

- ముప్పాళ్ల నాగేశ్వరరావు

అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లించే అంశాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ అజెండాలో చేర్చాలని అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండు చేశారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల సీపీఐ కార్యాలయంలో గురువారం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

వివరాలు మెయిన్‌లో

---- నా మొదటి సంతకం ----

వాలంటీర్ వ్యవస్థ కొనసాగింపు పైనే

ఇప్పటి వరకు 31 మంది అవ్వతాతలు చనిపోయారు

ఇదంతా చేసిన చంద్రబాబును హంతకుడు అనలేమా?: సీఎం జగన్

వివరాలు మెయిన్‌లో

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై

కత్తితో దాడికి యత్నం

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై కత్తితో దాడికి యత్నించిన సంఘటన శ్రీకాళహస్తిలో చోటు చేసుకుంది.

వివరాలు మెయిన్‌లో

దళితులంటే బాబుకు చిన్నచూపు

- స్వయం ఉపాధికారులకు అండగా ఉంటాం
- టిప్పర్ డ్రైవర్లకూ 'వాహనమిత్ర'
- ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-తొట్టంబేడు: డ్రైవర్లన్నా, దళితులన్నా ప్రతిపక్ష నేత చంద్రబాబుకు చిన్న చూపని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. అందుకే శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దళితుడైన టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులును నిలబెడితే... చంద్రబాబు ఓర్వలేక వేలిముద్రగాడంటూ పరుషంగా మాట్లాడి దళిత జాతిని కించపరిచేలా వ్యవహరించాడంటూ మండిపడ్డారు. వాస్తవానికి వీరాంజనేయులు చంద్రబాబు కన్నా ఎక్కువే చదివారన్నారు. రాష్ట్రంలోని డ్రైవర్లందరి ప్రతినిధిగా వైసీపీ తరపున టెక్కెట్టు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరుపతి జిల్లా నాయుడుపేట అంబూరు వద్ద తలపెట్టిన సిద్ధం సభకు గురువారం రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరారు. ఈ క్రమంలో రోడ్డు మార్గాన బస్సు యాత్ర ద్వారా వెళుతూ మార్గమధ్యంలో పలువురు అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులను పలకరించారు. అనంతరం తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామం వద్ద ఏర్పాటు చేసిన డ్రైవర్ల సదస్సులో మాట్లాడారు. స్వయం ఉపాధికారులుగా తమ సొంత కాళ్లపై నిలబడి కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవరన్నలకు అండగా నిలబడుతున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,93,655 మంది వివిధ రంగాల్లో పొట్ట పోసుకుంటున్న డ్రైవరన్నలకు వాహన మిత్ర పథకం కింద ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఐదేళ్లకుగాను అక్షరాలా రూ.12.96 వేల కోట్లు సాయం అందించామని చెప్పుకొచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 18 వేల మంది డ్రైవర్ కుటుంబాలకు రూ.61 కోట్లు అందజేశామని తెలిపారు. తాము చదువుకున్న చదువులకు చంద్రబాబు ప్రభుత్వంలో ప్రభుత్వ కొలువులు రాని వీరాంజనేయులు లాంటి ఎంతోమంది మంది యువత తమ సొంత కాళ్లపై నిలబడేం దుకు డ్రైవర్లుగా మారారని గుర్తు చేశారు. అలాంటి డ్రైవరన్నలకు తమ ప్రభుత్వం వాహన మిత్ర ద్వారా ఏటా రూ.10 వేలు అందజేస్తూ అండగా నిలబడిందని చెప్పారు. డ్రైవర్లు కూడా చట్టసభలకు వెళ్లాలనే గొప్ప లక్ష్యంతో తమ పార్టీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా టిప్పర్ నడుపుకుంటున్న దళితుడైన వీరాంజనేయులుకు టిక్కెట్టు ఇవ్వడం జరిగిందని... అయితే దీనిని అభినందించాల్సింది పోయి చంద్రబాబు లాంటి స్థాయి వ్యక్తి టిప్పర్ డ్రైవర్ వేలిముద్ర గాడంటూ పరుషంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తాను మళ్లీ అధికారంలోకి రాగానే టిప్పర్ ఓనర్లను కూడా వాహన మిత్ర జాబితాలోకి చేర్చి యేటా రూ.10 వేలు సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్వయం ఉపాధికారులుగా జీవిస్తున్న డ్రైవర్లకు ఆటోలు, టాక్సీలు, లారీలు, టిప్పర్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం, బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం జగన్ దృష్టికి వారి సమస్యలను తీసుకొచ్చారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు స్కూల్ పిల్లల మాదిరిగానే ఏడాదికి రెండు జతలు యూనిఫామ్ పంపిణీ

2లో

నివేదికలు ఒకేలా ఉండేలా చూడండి

- ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశం

విశాలాంధ్ర - తిరుపతి : ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర అంశాల వివరాలు వివిధ టీంల, పోలీస్ అధికారుల కన్సాలిడేటెడ్ సీజర్ వివరాలు జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి సమన్వయంతో ఒకే రకమైన నివేదికలు ఉండేలా పని తీరు ఉండాలని ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలోని పార్లమెంట్ నియోజకవర్గ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ మరియు అకౌంటింగ్ టీమ్ ల సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసి ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర అంశాల వివరాలు వివిధ టీంల, పోలీస్ అధికారుల కన్సాలిడేటెడ్ సీజర్ వివరాలు జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారికి సమన్వయంతో ఎప్పటికప్పుడు అందేలా, ఒకే రకమైన నివేదికలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారుల నివేదికలు ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి నివేదికలు కన్సాలిడేటెడ్ వివరాలు సంబంధిత నియోజకవర్గం ఏఈఓ నుండి జిల్లా నోడల్ అధికారికి అందేలా పనితీరు ఉండాలని సూచించారు. సీజ్ చేసిన నగదు సంబంధీకులకు వారు సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉన్నచో వారి గ్రీవెన్స్ పరిష్కారంతో తిరిగి ఇచ్చే వాటి

2లో

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదం

కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో సింగిల్ యూజ్ కవర్లపై నిషేదం వున్నదని, ఉపయోగిస్తే చర్యలు తప్పవని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు తిరుపతి పరిధిలోని సూపర్ మర్కెట్స్, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, పూల అంగళ్ళు, స్వీట్స్, బేకరీలు, పండ్ల వ్యాపారస్థలాల్లో తిరుపతి నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యములో శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు అందరు కలిసి 20 టీములుగా ఏర్పడి నగరం మొత్తం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పై గురువారం

2

చిత్తూరు జిల్లా ఎస్పీగా

మణికంత చందోల్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా ఎస్పీగా మణికంత చందోల్ ను నియమిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గతంలో చిత్తూరు జిల్లా ఎస్పీగా ఉన్న జాషువాపై ఎన్నికల నేపథ్యంలో పలు ఆరోపణలు రావడంతో ఆయనపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ సిటీ లా అండ్ ఆర్డర్ విభాగ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న మణికంత చందోలను చిత్తూరు జిల్లా ఎస్పీగా ఎన్నికల సంఘం నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈయన 2018 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. గతంలో గ్రహాండ్స్ విభాగ కమాండెంట్ గా, శ్రీకాకుళం జిల్లా ఎస్ ఈ బి అదనపు ఎస్పీగా విధులు నిర్వహించారు. తొలిసారిగా చిత్తూరు ఎస్పీగా ఎన్నికల సంఘం ఆయన నియమించింది.

బాబుకు చిన్నచూపు

(మొదటి పేజీ తరువాయి) చేయాలని కోరారు. ప్రతి డ్రైవర్ కు ప్రమాద, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అద్దె ఆటోలు, టాక్సీలు నడుపు తున్న డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపజేయాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన జగన్ డ్రైవర్లు తమ సమస్యలన్నిటిని స్లిప్పుల్లో రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలని... వాటిని పరిశీలించి డ్రైవరన్నలకు ప్రయోజనం చేకూర్చే ప్రతి కార్యక్రమాన్ని కార్యరూపంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒకే రకమైన పూర్తి వివరాలు గల నివేదిక ఉండేలా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) కొరకు జిల్లా స్థాయిలో త్రీ మెన్ కమిటీ ఏర్పాటు ఉందని ఇందులో జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి,జిల్లా ట్రెజరీ అధికారి సభ్యులుగా పరిశీలన చేసి తగు చర్యలు చేపడతారని తెలిపారు. అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, పోలీసు అధికారులు వివిధ టీంలు సమన్వయంతో ఒకే రకమైన నివేదికలతో ఉండేలా పనితీరు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, ఈఎస్ఎంఎస్ నోడల్ అధికారిణి గీతారాణి వివిధ నియోజకవర్గ సహాయ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు మరియు అకౌంటింగ్ టీమ్, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేధం

(మొదటి పేజీ తరువాయి) ఆకస్మిక దాడులు జరుపడం జరిగింది. ఇందులో భాగంగా 120 మైక్రాన్ కన్నా తక్కువ పరిమాణం ఉన్న కవర్లు, 51 మైక్రాన్ కన్నా తక్కువఉన్న ప్యాకేజీ ప్లాస్టిక్ బ్యాగ్స్, 60 జి.ఎస్.డబ్ల్యు పరిమాణం కన్నా తక్కువ ఉన్న నాన్ ఓవన్ పాలీప్రొఫిన్ బ్యాగ్స్, ఇతర ప్లాస్టిక్ ఫోర్క్స్, స్పూన్స్, కప్పులు, ప్లేట్స్, థర్మాకోల్ కి సంబంధించిన వస్తువులు అమ్మట గుర్తించి వారికి పెనాలిటీ విధించి హెచ్చరించడం జరిగింది. మరియు సూపర్ మార్కెట్స్, స్వీట్స్ షాపులందు ఎక్స్ పైర్ అయిన సరుకుల ప్యాకెట్లు, డేట్స్ లేని వస్తువులు అమ్మరాదని, అలా చేస్తే కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించిరి. ఆరోగ్య శాఖాధికారి యువ అన్వేష్ రెడ్డి షాపుల యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలుగు అనర్థాల, నష్టాల గురించి తెలిపి అదేవిధంగా పర్యావరణ కాలుష్యం గురించి అవగాహన కల్గించారు. సోమవారం 105 కేజీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సీజ్ చేసి రూ.40000/- పెనాలిటీ వసూలు చేసిరి. తిరుపతి నగరపాలకసంస్థ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు మరియు వస్తువులు నిలువ చేసిన, అమ్మిన వాడినా వారికి భారీ పెనాలిటీ విధించి వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఆరోగ్య శాఖాధికారి హెచ్చరించడం జరిగినది.

అవ్వా తాతల ఉసురు పాపం వైసీపిదే

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం లో రామభద్రాపురం పంచాయతి పరిధిలో అధికారుల ఆదేశాలమేరకు వృద్ధాప్య ఫెన్షన్ వారి పంచాయితి సచివాలయం లో పొందాలన్న సమాచారం మేరకు మురుగేశ్ గౌన్డర్ (70) వయసు గల చుక్కావారి పల్లి గ్రామము లో నుండి రామభద్రాపురం పంచాయతి సచివాలయంకు ఫెన్షన్ కొరకు కాలి నడకన వెళుతూ ఎండ తీవ్రతకు తట్టుకోలేక స్పృహ కోల్పోయి మార్గ మధ్యలో చనిపోయిన తాత ఉసురు ఊరుకోదని అవ్వా తాతలు అటు అధికారుల మీద ఇటు అధికార ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తున్నారు.

మా నాన్నను ఆదరించండి: పులివర్తి వినీల్

విశాలాంధ్ర – రామచంద్రాపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే గా మా నాన్న పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని పులివర్తి వినీల్ విజ్ఞప్తి చేశారు గురువారం గంగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లో చిత్తూరు పార్లమెంటరీ యూత్ జనరల్ సెక్రటరీ ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి, గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో వినీల్ పాల్గొన్నారు ముందుగా మండల నాయకులు మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ టపాకాయలు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వినీల్ నాయకులతో కలిసి గంగిరెడ్డి పల్లి,వద్మావతీపురం గ్రామాల్లో ఇంటింటికెళ్ళి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతిఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి శూన్యమని తెలుగు దేశం ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా పురోభివృద్ధి చెందెదని పేర్కొన్నారు రామరాజ్యం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరాచకాలు అంటే ఎంగట్లాలన్న చంద్రగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న నాన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, ఉమాపతి నాయుడు, నీలకంఠ చౌదరి, కొట్టె నరసింహా రెడ్డి,కొట్టె గిరిధర్ రెడ్డి, పసుపులేటి విజయకుమార్,కొల్లంగుంట మునిరామిరెడ్డి, చేకూరి ప్రసాద్,డి హరిప్రసాద్,సి రవి స్థానిక నాయకులు వాసు యాదవ్, గోవి, శేషాద్రి,జీవరత్నం,చెంచురామిరెడ్డి, విజయకుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా సభ్యత్వానికి పాకాల జడ్పిటిసి రాజీనామా

విశాలాంధ్ర - పాకాల : అధికార వైకాపా పార్టీకి చెందిన పాకాల జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. ఆమె జడ్పిటిసి తో పాటు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్నారు . ఆమె మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఆమెతోపాటు ఆమె భర్త వైకాపా రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి నంగా బాబు రెడ్డి సైతం పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా జగనన్న కోసం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చామనీ, వైకాపా పార్టీ ఆవిర్భావం తర్వాత పాకాల మండలంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డామన్నారు .చెవిరెడ్డి భాస్కర్రెడ్డిని ఎమ్మెల్యేగా ,జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చూసేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డామని అయితే పార్టీ అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోనే ఎన్నో అవమానాలకు గురయ్యామనీ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జడ్పిటిసి పదవి ఉన్నప్పటికీ ప్రోటోకాల్ పాటించకుండా కనీసం ప్రారంభోత్సవ శిలాఫలకాలలో సైతం తన పేరును రాయకుండా తీవ్రంగా అవమానించారన్నారు. అయినప్పటికీ నిబద్ధత కలిగిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్తగా వాటన్నిటిని దిగమింగి పార్టీలో కొనసాగామన్నారు. అధికారం వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిని తమ పార్టీలోకి తీసుకొని వారు తమ పార్టీకి ఓటు వేయకున్నా, తమ పార్టీ సభ్యత్వం లేకున్నా వారికి నామినేటెడ్ పదవులు అప్పగించారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిని గుర్తించకపోవడం చాలా బాధాకరమని తనతోపాటు నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడ్డ వారిలో అనేకమంది ఇదేవిధంగా ఆవేదన చెందుతున్నారన్నారు.నిబద్ధత తో పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఇలా అవమానాలకు గురి చేయడం తమకు చాలా బాధించిందని ఇక భరించలేక ,విసుగు చెంది ఎంతో బాధతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

తెలుగుదేశం పార్టీలోనే

మైనారిటీల అభివృద్ధి

- నియోజకవర్గ పరిశీలకులు గాజులఖాదర్‌బాషా

విశాలాంధ్ర – చిత్తూరు : తెలుగుదేశం ప్రభుత్వం లోనే మైనారిటీలకు అన్ని విధాలా అభివృద్ధి తో పాటు లబ్దిదారులకు సంక్షేమ పథకాల అమలు జరిగిందని నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు మైనారిటీ లకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా తో పాటు షాదీ తోఫా, అందేదని మసీదులకు షాదీ ఖానాలకు నిధులు మంజూరు జరిగేదని అయితే వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలపై దాడులు పెరిగాయని తెలుగుదేశం ప్రభుత్వంలో ఇటువంటి దాడులు ఎన్నడు జరగలేదన్నారు తెదేపా ప్రభుత్వం వస్తే మైనారిటీ ల సంక్షేమ పథకాలు అమలుకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే చంద్రన్న ప్రభుత్వం రావాలని రానున్న శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు ఆనంద రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి మరియు మైనారిటీ నాయకులు సలాం సాబ్ , నియాజ్ అహ్మద్, మహమ్మద్ రఫీ, పత్ర నారాయణాచారి , చలపతి, చిన్నికృష్ణ, సుబ్రి, ఆదిల్ బాషా, మెకానిక్ చానూ, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వేర్వేరు ప్రమాదాలలో
ఇద్దరు తీవ్ర గాయాలు - ఒకరి పరిస్థితివిషమం

విశాలాంధ్ర – చిల్లకూరు: మంఠల వరిదిలోని పారిచెర్లవారిపాళెం గ్రామం సమీపంలో ఒకరు , మరొకరు కోట అడ్డరోడ్డు సమీపంలో జరిగిన రహదారి ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగాగాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. అంబులెన్సో గూడూరు ఆసుపత్రి తరలిం చారు. ముత్యాలమ్మ జాతర మరియు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పర్యటనలతో పోలీసులు విధినిర్వహణలో తలమునకలై ఉన్నారు. పూర్తి వివరాలు అందలేదు.

మోహిత్‌కు.. ఒక్క అవకాశం ఇవ్వండి

- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి.. తండ్రికి తగ్గ తనయుడుగా జగనన్న పాలనలో మరోసారి అందరికీ మంచి చేయడానికి మీ ముందుకు వచ్చాడు.. ఆదరించి ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీకి ఘన స్వాగతం లభించింది. కష్టాల్లో ఉన్న వారికి మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించాలన్నారు. గత ఐదేళ్లుగా గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి లబ్ధి దారుకు వివరించారు. సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి అవకాశం ఇస్తే పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తారన్నారు. చంద్రగిరి నుంచి చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి కొనసాగించే వీలుంటుందని వివరించారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరికంటే ముందు గా వచ్చి ఆదుకునే గొప్ప గుణం కలిగిన వ్యక్తిగా మోహిత్ రెడ్డి ప్రజలు అందరి హృదయాలలో చోటు దక్కించుకుంటారని స్పష్టం చేశారు. మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అతి పెద్ద మెజారిటీతో మోహిత్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం బస్సుయాత్ర విజయవంతం చేసిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు ఎన్హెచ్ 71 రహదారి వద్ద కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని గజ పూలమాలతో సత్కరించి పూలగుచ్చం తో స్వాగతం పలికిన ఎడీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి. జాతీయ రహదారి బైకు ర్యాలీలత తో చిల్లకూరు ఎన్ హెచ్ 70 రహదారి నుండి చావాలి తాల్వాయిపాడు హైవే మీదగా నాయుడుపేట సభకు వెళ్లడం జరిగింది. వైయస్ జగన్మో హన్ రెడ్డికి జన సమూహంతో భారీ అభిమానులు అభినందనలు తెలిపి స్వాగతం తెలిపి సీఎం సీఎం అంటూ కేరింతలతో వైయస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్ను ప్రిస్కిలా, వైస్ ఎంపీపీ బెల్లపు రవిరెడ్డి, చెంచు రామయ్య, వినోద్ రెడ్డి, అట్ల కృష్ణయ్య, లింగం నాయుడు, మధు రెడ్డి, వెక్కు మోహన్, సాగి జితేంద్ర, బాలు, వీర కుమార్ , రమణారెడ్డి.మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూతలపట్టు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

- టిడిపి అభ్యర్థి మురళీమోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : పూతలపట్టు నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు సిద్ధం మా అని వైసిపి నేతలకు పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ సవాల్ విసిరారు. గురువారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో పూతల పట్టు నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఈ నియోజకవర్గానికి సిసి రోడ్లు.. బిటి రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని అన్నారు. ఈ అంశంపై చర్చకు ఎక్కడైనా తాను సిద్ధమెనవి తెలిపారు. నిన్న జరిగిన మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూతలపట్టు అభివృద్ధి పరంగా ఎలాంటి హామీలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎస్సీ నియోజకవర్గం అంటే జగన్మోహన్ రెడ్డికి ఇంత అలుసాని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పూతలపట్టు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. అనేకమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన అమర్ రాజా ఫ్యాక్టరీని సైతం మూసివేసిన ఘనత వైసిపి ప్రస్తుతాని కె దక్కింద న్నారు. గతంలో మద్యాన్ని సినిమా టికెట్లను అధికారులచే అమ్మించిన ఈ ప్రభుత్వానికి పేదలకు పెన్షన్లను అందించలేదా అని ప్రశ్నించారు . పెన్షన్ల పంపిణీలో కూడా రాజకీయం చేయడం శోచనియమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల సంఘాన్ని కూడా అవమానిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరిచయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పూతలపట్టు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి నేతలు చిట్టిబాబు శ్రీనివాసులు, జనసేన నాయకులు ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం తెదేపా నాయకులు సీనియర్ ఎక్స్ ఎంపీటీసీ తుమ్మల సాంబశివ నాయుడు స్వల్ప అనారోగ్య కారణంగా నేడు సిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు, ఈ విషయం తెలుసుకున్న వేపంజేరి మాజీ ఎమ్మెల్యే అయినటువంటి గాంధీ తమ శిష్యుడు తుమ్మల సాంబ శివ నాయుడుని పరామర్శించారు, వారిఆరోగ్యంమెరుగై తొందరగాఇంటికి రావాలని కోరుకున్నారు.

మన తిరుపతి - మన సుగుణమ్మ

విశాలాంధ్ర - తిరుపతి : వైసిపి నుంచి టీడీపీలోకి వలసలు - తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజక వర్గం ఇంచార్జ్ మ న్నూరు సుగుణమ్మ తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గం ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ గారి క్లస్టర్ ఇంచార్జీ శ్రీధర్ వర్మ,జె. బి. శ్రీనివా స్, యూనిట్ ఇంచార్జీ శ్రీహరి నాయుడు ఆద్వర్యంలో 14 డివిజన్ సంబంధించిన వైసీపీ నాయకులు 100 మందికి పైగా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న యశోద మరియు జస్వంత్ మాట్లాడుతూ తిరుపతిలో సుగుణమ్మ గారి నాయకత్వాన్ని బలపరుస్తామని తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని తిరిగి మళ్లీ సొంత గూటికి చేరామని చెప్పడం జరిగింది. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ఎంతవరకైనా కృషి చేస్తామని చెప్పి అదే విధంగా 14వ డివిజన్ నందు కూటమి అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చేలాగా ప్రజలకు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తామని చెప్పి చెప్పడం జరిగింది.

బస్సు యాత్రలో రాంకుమార్‌రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డితో బస్సు యాత్రలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి.

బీసీలకు అండదండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ

- ఘనంగా పుత్తూరు రూరల్ మండల జయహెూ బీసీ సమావేశం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జ్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య బీసీలకు నిరంతరం అండదండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జ్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలానికి జయహెూ బీసీ సమావేశం ఆయన స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ.బీసీలపై దాడులు జరగలేదని.. తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకున్నారని, న్యాయం అడిగారని ఎందరినో వైసీపీ నాయకులు హత్య చేయించారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అనేక పథకాలు బీసీలకు వస్తాయని పేర్కొన్నారు 50 ఏళ్లు నిండిన ప్రతి బీసీ కి 4,000 పింఛను అందించడం జరుగుతుందని తెలిపారు బీసీలైన యువతి యువకుల పెళ్లిళ్లకు ఒక లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అంత మంది మహిళలకు నెలకు 1500 రూపాయలు ఆడబిడ్డ నిధిద్వారాఅందించడం జరుగుతుందని వివరించారు తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మంది పిల్లలకు సంవత్సరానికి 15000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు రైతులకు అన్నదాత పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డి.రవికుమార్, ప్రధానకార్య దర్శి ఏ.బాలాజీ, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధానకార్యదర్శి సి.కరుణా యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మోహన్ తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : భువనేశ్వర్‌కుకు చెందిన బల్భద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ తరఫున ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఘనవిజయానికి నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా, సమన్వయంతో పని చేయాలని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. వెంకటగిరి రూరల్ మండలం చిన్నపరెడ్డిపల్లికి చెందిన పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు బుధవారం నేదురుపల్లి నివాసంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే పని చేసే ప్రతి నాయకుడికి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, చిన్న చిన్న మనస్పర్థలను వేడి పార్టీ అభ్యున్నతికి కృషి చేసి మళ్లీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఆదిమూలంను అభ్యర్థిగా కొనసాగిస్తే ఓడిస్తాం

- ఆత్మీయ కార్యకర్తల సమావేశంలో పలువురు నాయకులు స్పష్టం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూ లంను కొనసాగిస్తే ఎన్నికల్లో ఓడించడం ఖాయమని పలువురు టిడిపి నాయకులు స్పష్టం చేశారు.గురువారం స్థానిక బేరిశెట్టి కళ్యాణ మండపం ప్రాంగణంలో నియోజవర్గ స్థాయి టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం అభ్యర్థిత్వం పట్ల టిడిపి నాయకులు,కార్యకర్తల్లో నిరసన జ్వాల పెల్లుబిక్కుతున్నాయి. సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలం పేరును మూడు వారాల క్రితమే టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయితే టిడిపి కార్యకర్తల మనోభావాలను పక్కనపెట్టి అధికారపక్షం ఎమ్మెల్యేగా ఐదేళ్లపాటు కొనసాగిన ఆదిమూలంను ఎన్నికల బరిలోకి దించడానికి టిడిపి హై కమాండ్ నిర్ణయాన్ని కార్యకర్తలు జీవించుకోలేని పరిస్థితి వచ్చింది.ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం కు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పలువురు కార్యకర్తలు ఆందోళనకు దిగి వారి నిరసనను వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలోనూ టిడిపి కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో మరోసారి పరిశీలన చేయాలని ముక్తకంఠంతో నాయకులు గళం విప్పారు.అధికారపక్షం ఎమ్మెల్యేగా కొనసాగిన ఆదిమూలం గడచిన ఐదేళ్లలో చేసిన అరాచకాలు మరిచి పోలేమని వరదయ్యపాలెం టిడిపి నాయకుడు చంద్రయ్య గుర్తు చేశారు.జెండాలు మోసి పార్టీని కాపాడుకో వస్తున్న కార్యకర్తల అభిప్రాయాలు కనుగుణంగా టిడిపి అధినాయకత్వం అభ్యర్థి విషయంలో సరైన పంతాను ఎంచుకోవాలని సత్యవేడు మండల నాయకుడు ఈశ్వరయ్య స్పష్టం చేశారు. ఆదిమూలముకు తప్ప కొత్త అభ్యర్థులు ఎవరికి ఇచ్చిన గెలిపించుకుంటా మన్నారు. కార్యకర్తల ను అణగదొక్కి అక్రమ కేసులు బరాయించిన ఆదిమూలం ప్రజా సేవ మాకొద్దని బుచ్చినా యుడు కండ్రిగ టిడిపి నాయకురాలు ఉషారాణి తేల్చి చెప్పారు.టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలంను కొనసాగించి టిడిపికి కంచుకోటగా ఉన్న సత్యవేడును బీటలువారిం చొద్దని కేవి.బి.పురం మండలం మహిళా నాయకురాలు వరలక్ష్మి రాష్ట్ర హై కమాండ్ను కోరారు.ఇక్కడ అభ్యర్థి విషయంలో క్షేత్రస్థా యిలో జరుగుతున్న పరిణామాలను యధాతథంగా నివేదించాల్సింది పోయి తప్పుడు నివేదికలను టిడిపి పరిశీలకులు ఇవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కార్యకర్తల మనోభావాలకు అనుగు ణంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు చేసే విషయాన్ని పరిశీలి ంచాలని బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి నాయకుడు మునిసుబ్ర హ్మణ్యం కోరారు.ఆదిమూలం అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా నియోజకవర్గంలోనే వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ఆత్మీయ సమావేశానికి రావడం గమనార్హం.ఈ సమా వేశానికి పలు మండలాల నుంచి టిడిపి నాయకులు శివకు మార్ నాయుడు,వినాయకం,శివయ్య, గిరిబాబు, మునుస్వామి యాదవ్, దొరబాబునాయుడు,వెంకటేష్ యాదవ్, సురేష్ చౌదరి, రాజారెడ్డి, లోకయ్య నాయుడు,హరి నాయుడు,లోకేష్ చౌదరి ,షణ్ముగం,గోపి, మునివేలు,ఎండి కుమార్, ఉషారాణి, మునిరాజా,భాస్కర్, ముని సుబ్బయ్య,రాము,కృష్ణమ్మ నాయుడు,సత్యవేడు మాజీ ఎంపీపీ మస్తాన్,దశరథయ్య, చలపతి నాయుడు, భాస్కర్ యాదవ్,కుమార్,హరినాయుడు,లోకేష్‌నా యుడు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరని శ్రీనివాసులుకు గురువారం ఉదయం కార్వేటి నగరం మండలం లోనే బలిజ కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సాలువల కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కే ప్రసాద్, నరసింహులు మాట్లాడుతూ రాయలసీమలో బలిజ కులస్తులకు రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరని శ్రీనివాసులు ప్రకటించడం అభినందనీయం. తిరుపతి ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థిని ఆరని శ్రీనివాసులు ను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో రామిశెట్టి రాజశేఖర్, జ్యోతి కృష్ణమోహన్,, హరిబాబు, చిరం జీవి, వెంకటేష్, సుధాకర్,మునిరత్నం, దాము, కుమారస్వామి, యోగేశ్వర్ పాల్గొన్నారు.

జీ తెలుగులో టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ

విశాలాంధ్ర- తిరుపతి : జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్ తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఈ నెల 7వ తేదీనసాయంత్రం 6 గంటలకు, మీజీ తెలుగులో ప్రసారమవుతున్న దని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండకోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందనన్నారు. సరదాలతో సంబరంగాసాగే ఈ కార్యక్రమంలో విజయ్ తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ ను ప్రదర్శించారు. జీతెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక వీక్షించాలన్నారు.

లలితమ్మ నేత్రదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా సూళ్లూరుపేట, షార్ వై జంక్షన్ వాస్తవ్యులు ఈశ్వరవాక లలితమ్మ (65) మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రా లయ వారికి అందజేయడం జరిగింది. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో 431వ నేత్రదాత గా నిలిచారని ఆచార భరద్వాజ సేవా సంస్థ నిర్వాహకులు మన్యం ముద్దు చంద్ర తెలిపారు.

ఫించను దారుల ప్రాణాలతో చెలగాటం వద్దు

– వైసీపీ నేతలకు కోలా ఆనంద్ హితవు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల వేళ రాజకీయ లబ్దికోసం ఫించనుదారుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని వైసీపీ నేతలకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ హితవు పలికారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ లబ్ది కోసం ఫించను పంపిణీ విషయంలో వలంటీర్ల వ్యవస్థను తెరపైకి తెచ్చారన్నారు. నిధుల కొరతతో ఫించను సకాలంలో పంపిణీ చేయలేక ఆ నెపం ఎన్డీఏ కూటమిపై నెట్టడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఏపీకి పక్కనే ఉన్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో వలంటీరు వ్యవస్థ లేకుం డానే సామాజిక భద్రత ఫించను పంపిణీ సవ్యంగా సాగుతున్న విషయాన్ని కోలా ఆనంద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార కోల్పోతామనే భయంతో తనకు కావాల్సిన కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు నిధులు విడుదల చేశారన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ఖజానా ఖాళీ అయి... పేదలకు ఫించను పంపిణీ చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ వాస్తవం కప్పిపుచ్చి ఎన్డీఏ కూటమిపై నిందలు వేయడం మంచిది కాదన్నారు. సామాజిక భద్రత ఫించన్లను సచివాలయ, మండల పరిషత్, రెవిన్యూ ఉద్యోగులచే పంపిణీ చేయాలని ఆయన డిమాండు చేశారు. లబ్ధిదారుల ఇంటికే ఫించను చేర్చాలన్నారు. వలంటీర్లలోఅత్యధికులు వైసీపీ కార్యకర్తలేనని... ఈ విషయం స్వయంగా ఆ పార్టీ కీలక నేతలే పలు పర్యాయాలు చెప్పిన సంగతి ఈ సందర్భంగా కోలా ఆనంద్ గుర్తు చేశారు. ఎన్నికల వేళ వలంటీర్లు ఓటర్లను ప్రభావితం చేస్తారనే ఉద్దేశ్యంతో ఫించను పంపిణీకి కేంద్ర ఎన్నికల కమిషను దూరంగా పెట్టిందే తప్ప వేరే ఉద్దేశ్యం కాదన్నారు. ఫించను పంపిణీ జాప్యానికి ముఖ్యమంత్రి జగన్ బాధ్యత వహించాలని ఆయన డిమాండు చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఖచ్చితంగా ఓటమి చెందుతుందన్నారు. ఇక ఈ నెల 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటలకు పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో జరుగు ర్యాలీకి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోలా ఆనంద్ కోరారు. ఇక రాజీవ్ నగర్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. అధికార పార్టీ నేతలు రాజీవ్ నగర్ లో రూ.వందల కోట్లు కుంభకోణం చేశారన్నారు. ప్రజలు ఇది గమనించి వైసీపీ నేతలకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా నాయకులు ఎస్వీ రమణ, రాష్ట్ర మహిళామోర్చా నాయకురాలు చాగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, అధ్యక్షులు గరికపాటి రమేష్, కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, కార్యదర్శులు మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్, కందాటి మునిరాజా, కేతినేని బాలాజీ నాయుడు, పోలి సత్యనారాయణ, మోదుగుల నాగరాజు, ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, జీవీ అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, ధర్మయ్య యాదవ్, ఇమ్మిడిశెట్టి మోహన్, జి. యతీష్, పగడాల ప్రతాప్, గాండ్ల శివ కుమార్, పెద్దదాసరి శివారెడ్డి, వంటరి వెంకటేష్, సుబ్రమణ్యం రాజు, నాగమల్లి గోపి, చొక్కాని రవిచంద్ర, కాశీ రాజనాల, పుచ్చకాయల రమేష్, సింగమాల కుమార్, తానికొండ్ల భరత్, గిద్దర్ సాయి, నాని, షేక్ అబ్దుల్లా ఖాన్, తుమ్మిల్లా ఖాన్, తిరువీధుల రాజా, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టిడిపి ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని 21వ వార్డు, సున్నపు వీధి నందు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం కొనసాగించిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క అభివృద్ధి పని జరుపలేదని వెంకటగిరి అభివృద్ధి చెందాలంటే టిడిపి కోటమికి ఓటు వేసి గెలిపించాలని గత నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి పథకం కూడా చేయకపోవడంతో పట్టణంలో ఎక్కడ చూసినా డ్రైన్లు రోడ్లు దెబ్బతిని ఉన్నాయని నిజమైన జరగాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో రఫీ తాండవ చంద్రారెడ్డి చల్లా మల్లికార్జునరావు గంగరాజు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో గోపాలన్న పాలన కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 4,5,6వ వార్డుల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. తనను గెలిపిస్తే తన తండ్రిలా శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా తెలుగుదేశం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి మిన్నల్ రవి, దశరథాచారి, తీర్థం వెంకటేశ్వర్లు, కంఠా రమేష్, మునిరాజా యాదవ్, పేట బాలాజీరెడ్డి, రామూర్తి, ఢిల్లీ బాబు, రాము, అనిల్, మణి, రామమూర్తి, రాంబాబు, బాబు, సుబ్రహ్మణ్యం, సుజిత్, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన సంపత్ కుమార్

విశాలాంధ్ర - వాకాడు : వైసీపీ సీనియర్ నాయకులు నిడిగుర్తి పంచాయితీ మాజీ సర్పంచ్ వాకాటి సంపత్ కుమార్ గురువారం బిజెపిలో చేరారు.ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బిజెపి తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు గెలుపుకు కృషి చేయాలని హాయ్ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు,బిజెపి నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తదితరులు ఉన్నారు.

జగన్ గారూ..! ఏం చేశారని సిద్ధం సభలు..?

– బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలు నిర్వహిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక శ్రీకాళహస్తి ప్రాంతంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. ఇపుడు ఏ మొహం పెట్టుకుని జగన్ ఓట్లు అడగటానికి ఈ ప్రాంతానికి వచ్చారని ఆయన నిలదీశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఇక్కడి పరిశ్రమల నిర్వాహకుల నుంచి వారి ఆదాయంలో 40శాతం కమీషన్ల రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. ఈయన ముక్కంటి ఆలయం నుంచి ప్రతి నెలా రూ.2 నుంచి రూ.3కోట్లు మామూళ్లు తీసుకుంటున్నారన్నారు. రాజీవ్ నగర్ లో సుమారు 2వేల ప్లాట్లు కబ్జా చేసి సొమ్ము చేసుకున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసి రూ.కోట్లు సంపాదించారన్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి చేసిన ఈ అక్రమాలపై ముఖ్యమంత్రి జగన్ జోక్యం చేసుకుని విచారణ జరపాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి డిమాండు చేశారు. బియ్యపు మధు మరోసారి గెలిస్తే శ్రీకాళహస్తిలో ప్రజల ఆస్తులు ఒక్కటీ మిగలని వ్వరన్నారు. అందుకే అభివృద్ధి చేసే వారు కావాలో... కబ్జాదారులు కావాలో శ్రీకాళహస్తి ప్రజలు నిర్ణయించుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించారు. ఇక ఏపీసీడ్స్ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని... ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి న్యాయం చేయాలన్నారు. అంతకు మునుపు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రెండు దశాబ్దాల కిందట జరిగిన ప్రత్యూష హత్య కేసు నిందితులకు తాను సహకరించానని శ్రీకాళహస్తిలో కొందరు వైసీపీ నేతలు ఆరోపించడం బాధాకరమన్నారు. ఆ సమయంలో తాను అమెరికా విద్య అభ్యసిస్తూ...వ్యాపారాలు చేసుకునే వాడనని ఆయన చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. బొజ్జల కుటుంబం ఏనాడూ అవినీతి, అక్రమ, రౌడీయిజం రాజకీయాలు చేయలేదన్నారు. తన తండ్రిని విమర్శించే స్థాయి శ్రీకాళహస్తి వైసీపీ నేతలకు లేదన్నారు. ఇక ముస్లిం మైనార్టీలను కించ పరిచే విధంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తిలో ముస్లింలకు ఎన్నో సేవలు చేశారన్నారు. తన తండ్రి హయాంలో ఈద్గా, మసీదు, స్మశాన వాటికకు స్థలం కేటాయించారన్నారు. ఈ ఆస్తుల విలువ ఇపుడు సుమారు రూ. 150కోట్లు ఉంటుందన్నారు. అయినా తాము ఏనాడూ ఈ సేవలు చేశామని చెప్పలేదన్నారు. సాయం చేసిన వారు మళ్లీ ప్రచారం చేసుకోకూడదన్నారు. ఒక చేయి సాయం చేస్తే... మరో చేతికి తెలియకూడదన్నారు. అపుడే దానికి సార్థకత ఉంటుందన్నారు. అయితే బియ్యపు మధు ఒకసారి టమోటాలు, కోడిగుడ్లు, చికెన్ పంపిణీ చేసి ఎపుడూ ప్రచారం చేసుకుంటు న్నారని... ఇలా చేయడం వలన ముస్లింల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇది ముస్లింలు గుర్తించాలన్నారు. ఎవరు మంచి చేస్తారో వారికే ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు విజయకుమార్, చెంచయ్యానాయుడు, మిన్నల రవి, రవీంద్రనాథరెడ్డి, మునిరాజా నాయుడు, లక్ష్మనేని మధు, షాకీరాలీ, అస్మత్, బషీర్, పేట బాలాజీ రెడ్డి, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గొల్లగుంట గ్రామంలో ఖాళీ అయిన వైసీపీ

విశాలాంధ్ర – వెంకటగిరి: ఆ కంట బ్రహ్మరథం పట్టిన గొల్లగుంట గ్రామ ప్రజానీకం వెంకటగిరి మండలంలోని మొగళ్ళగుంట పంచాయతీ, గొల్లగుంట గ్రామం నందు మమ్మ రంగా ఎన్నికల ప్రచారం కొనసాగించిన మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులులి లిమాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు గారి సమక్షంలో వెంకటగిరి రూరల్ మండల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి సూచనలతో గొల్లగుంట గ్రామము నందు మాజీ సర్పంచ్ మనమాసి చిన్నసిద్దయ్య గారి ఆధ్వర్యంలో మరియు వారి అనుచరులు 70 వైసీపీ కుటుంబాలకు చెందిన వారు తెదేపా కండువా కప్పుకున్నారు.

మిత్రపక్షాలతో టీడీపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర – వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇంఛార్జ్‌వర్యులు నాయుడు అధ్యక్షతన జరిగిన బీజేపీ-తెలుగు దేశం-జనసేన ఉమ్మడి కూటమి ఆత్మీయ పరిచయ కార్యక్రమములో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి కురుగొండ్ల లక్ష్మీసాయి ప్రియ ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ దేశం రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఆంధ్రాలో బిజెపి కూటంకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు కేంద్రం అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దోచుకుని తింటున్నారని విమర్శించారు అసెంబ్లీ అభ్యర్థిని కురుగొండ లక్ష్మి సాయి ప్రియ మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వేసిన రోడ్లు డ్రైన్లు అభివృద్ధి మాత్రమే నేడు కనిపిస్తున్న రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమి ఓటు వేసి గెలిపించాలని వైసీపీ అరాచక పాల నుండి రాష్ట్ర ప్రజలను మృతి చేయాలని తెలిపారు. జనసేన వీర మహిళా జిల్లా కార్యదర్శి మండి రాధమ్మ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన బిజెపి టిడిపి కూటమికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు , రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు , తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు.

ఉచిత ప్రసాదాల పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: నవనీత పబ్లిక్ స్కూలు మరియు నవయుగ కంపెనీ యజమానులు ముత్యాలమ్మ జాతరలో భక్తులకు ఉచితంగా పులిహోరా, పొంగలి ప్రసాదాలను పంపిణీ చేశారు. ముఖ్య అదికారి పెనకా హర్షవర్ధన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోను డీ కొట్టిన కారు - వ్యక్తి మృతి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : తడ శ్రీకాళహస్తి రహదారి యందు ఆటోను ఢీకొట్టిన కారు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకట్ నరసింహ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సూళ్లూరుపేట మండలం ఉగ్గుముడి గ్రామానికి చెందిన అంకయ్య కుమారుడు యోగానంద్ 28 తన అత్తగారి గృహం బుచ్చినాయుడుకండ్రిగ మండలం కారణి మిట్ట గ్రామానికి వచ్చారు, తను తన బామ్మర్ది ఇద్దరు కలిసి ఆటోలో బి ఎన్ కండ్రిగ మార్గం వైపు సొంత పనుల కోసం బయలుదేరి ఆటోలు వస్తుండగా కారణి మిట్ట మలుపు వద్ద శ్రీకాళహస్తి నుంచి చెన్నైకి వెళ్తున్న కారు అతివేగంగా ఆటోలు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి, యోగానంద్ కు గాయాలు తీవ్రంగా కావడంతో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు, పరిస్థితి విషమించడంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌కి ఖరీదైన వైద్యం కోసం తీసుకెళ్లారు చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు, యోగానంద బామ్మర్దికి చెయ్యి విరిగింది. జరిగిన సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. పోలీస్ బృందం హుటాహుటిన సంఘటన స్థలాలకు వెళ్లి గాయపడిన వ్యక్తులను హాస్పిటల్ చేర్చడంలో స్పందించారు.

'కొంచమైనా సెన్స్ ఉండాలి'

ఆటో కార్మికులపై వైసీపీ నేత ఆగ్రహం - ఆడియో వైరల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాయుడుపేట సమీపంలోని అంబూరు వద్ద గురువారం ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో 'సిద్ధం' సభ నిర్వహించిన సంగతి తెలిసిందే. జగన్ ఈ సభకు ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల మీదుగా బస్సులో వెళ్లారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండలం పొయ్య వద్ద ఆటో, లారీ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 12.30గంటలకు ఈ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఆటో, లారీ డ్రైవర్ల సమీకరణ బాధ్యత వైసీపీ నేతలు తీసుకున్నారు. డ్రైవర్లను ఉదయం 9గంటలకే తమ వాహనాలతో పొయ్య వద్దకు రావాలని ఆదేశించారు. అయితే ఉదయం 11గంటలు అయినా ఎవరూ రాక పోవడంతో వైసీపీ నేతలకు కోపమొచ్చింది. ఈ నేపథ్యంలో ఓ వైసీపీ నేత ఆటో డ్రైవర్లను హెచ్చరిస్తూ ఓ ఆడియో విడుదల చేశారు. ఆ ఆడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆడియోలో ఆయన ఏమన్నారంటే... "నాయనా...! కార్మిక సోదరులారా...ఏమనుకున్నారు మీరు..? లైసెన్సులు తీసుకు న్నోళ్లు... ఏమి బాదుగలు తోలుకుంటున్నోళ్లు ఇట్లే ఉండి పోదాం అనుకుంటున్నారా..?ఎట్ల మీరేమి అర్థం కాలా. మీ యూనిటీ... మీ గ్రూపు అని తెలియకుండా పోతాంది. ఏమీ. ఆటోలు ఎత్తుకునేసి తొమ్మిది గంటల కల్లా రమ్మంటే ఇప్పటి వరకు ఎవరూ రాలేదు మీరు. ఏమనుకుంటున్నారు మీరు మనసులో అసలు. నాకైతే ఏమీ అర్థం కావడం లేదు. డ్రైవింగ్ లైసెన్సు చేసుకున్నోళ్లు కనబడలేదు. నాలుగు వీధులు తిరగతాన్నోళ్లు కనబడ లేదు. రేపు మీకు ఏమైనా సమస్యలు... ఎవరైనా బండ్లు పట్టుకున్నారు... ఏదైనా ప్రాబ్లమ్ అయినపుడు ఎవరొచ్చి మాట్లాడుతారు చెప్పండి. ఆ...చెప్పండి. మీరే చెప్పండి. ఆలోచించండి. ఎంతమంది ఉన్నారు గ్రూపులో 360మంది ఉన్నారు. దేనికి ఇంతమంది ఉన్నారు చెప్పండి. కావాలనే వినేసి.... మేము ఆడికి పోయినాం.. ఈడికి పోయినాం అనేసి కథలు చెప్పేదానికేనా మనకు. కొంచెమైనా సెన్స్ ఉండి ఆలోచించాలి నాయనా కొంత్రైనా. ఏమిరా రోజూ ఏమైనా మీటింగ్ లకు పిలుస్తున్నాడా...? దేనికైనా వాడుకుంటున్నారా...? కొంతైనా తెలియాలి మీకు. ఏమి సీఎం మీటింగ్ అయిపోయా ఈడా. ఒకటేమో ఆడికి ఎందుకు పోవాలం టాడు..? మీరు ఏమనుకున్నారో తెలీలా...? రేపయితే మాత్రం షేర్ అయిపోతాది నాయనా. ఇబ్బంది లేదు మీకు. ఖచ్చితంగా. ఇబ్బుదు కూడా ఏమీ లేదు. కరెక్టుగా 11గంటల కంతా ఆటోలు వచ్చి చేరాలి. టవున్ లో తిరిగే బండ్లు ఏదున్నా వచ్చి చేరండి ఈడికి. చెబతాండా నాయనా. అర్థం చేసుకోండి ఎందుకు చెబుతు న్నానో..?" ఈ ఆడియో శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. ఆటో డ్రైవర్లు సీఎం సభకు రాక పోవడం వలనే ఈ ఆడియో విడుదల చేశారని చెబుతున్నారు.

జాతరలో చెన్నై బేరిశెట్ల భారీ అన్నదానం

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతరలో ప్రతి సంవత్స రంలాగే ఈ సారి కూడా చెన్నై నగరానికి చెందిన పోలాని తిలక్ కుమార్ సోదరులు కుటుంబసభ్యులు అలాగే మైలాంగం బాలాజీ , మల్లాప్ప శ్రీధర్ , మూర్తి రాఘవులు చెట్టి బృందం వారిచే వేలాదిమందికి భారీ అన్నదానం నిర్వహించారు.

విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్య ఆలవర్చుకోవాలి

విశాలాంధ్ర – కార్వేటినగరం : స్థానిక లక్ష్మీనరసింహ హై స్కూల్ నందు 12వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్ష ణతో కూడిన విద్య అలవచుకుంటే ఉన్నత లక్ష్యాలను సాధిం చవచ్చ న్నారు.పాఠశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని నీటి యువత తల్లిదండ్రులను గౌరవించి ఉన్నత శిఖరాలు చేరుకునేదానికి ముందుకు వెళ్లాల ని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, వెంకటేష్,పురుషోత్తం, హెచ్ఎం మహేశ్వర రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ బత్తెయ్య నాయుడికి

ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిన డాక్టర్ బత్తెయ్య నాయుడికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించక పోవడం దారుణమని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే టిక్కెట్ బత్తెయ్య నాయుడికి కేటాయించాలని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా గురువారం నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిన డాక్టర్ యస్.బత్తెయ్య నాయుడుకి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ శాసనసభ టికెట్ విషయంలో చాలా అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో పార్టీ ఏ కార్యక్రమం కాల్ చేసిన ముందు జరిగేది శ్రీకాళహస్తిలోనే, అటువంటి స్థానిక నాయకుడిని కాదని మహాశివరాత్రికి వచ్చే ఖర్జూరపు బండి వాళ్లను నమ్మి టికెట్ ఇవ్వడం చాలా దారుణం అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే ఈ నిర్ణయం వెనక్కి తీసుకుని స్థానిక నాయకుడు డాక్టర్ బత్తెయ్య నాయుడికి టికెట్టు కేటాయించాలని తీర్మానిస్తూ పార్టీ కేడర్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బి.వీ. శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు టీ.శివకుమార్, బీసీ సెల్ జిల్లా నాయకులు యం. వెంకటమునీ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఇగ్రగోపి, ఓసి సెల్ నాయకులు శెట్టిపల్లి శివ, నాగూరయ్య, వీర రాఘవరెడ్డి, ఏర్పేడు మండలఅధ్యక్షుడు వడివేలు మొదలు, కాళహస్తి మండల అధ్యక్షుడు గురవయ్య, తొట్టంబేడు అధ్యక్షుడు కేశవులు, సురేష్, మోహన, భాస్కర్ శ్రీకాళహస్తి మహిళా అధ్యక్షురాలు ఎస్. వాణి, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు వానమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు జి. మంజుల, తదితర నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు

టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలంచే 75 మందికి టిడిపి కండువా

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నారాయణ వనం మన మండలం వెంకటకృష్ణ పాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు టిడిపిలో చేరారు సుమారు 75 మంది ,కసింమిట్ట నుంచి బుడత రఘు సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం వారు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .వెంకటకృష్ణ పాలెం పంచాయతీ చెందిన ఆనంద్ వెంకటేష్, మదు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 'పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా.తనను గెలిపించడంతో పాటు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు పార్టీలో చేరిన వారిలో అర్జునయ్య,చంద్రయ్య భాస్కర్, బాల రాజు యువరాజు రామకృష్ణ మైక్ సెట్ కన్నయ్య గోపి చలపతి రుశేంద్ర . సురేష్ బాబు మహేష్ మహిళలు చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ భాస్కరన్ మాజీ ఎంపీపీ వి గోవిందస్వామి మాజీ సర్పంచులు కేఎస్ రవి పద్మనాభం దాన పరశురాం వాసు అచ్చుకట్ల హరి దొరవేల్ రెడ్డి గాండ్ల గోవింద్ శెట్టి బాలయ్య ఆలీ భాష చంద్రబాబుతదితరులు.పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను అమలు చేయాలి

– టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలంకిరణ్‌కుమార్

విశాలాంధ్ర – గూడూరు : నడవలేక బెడ్ పై ఉన్న ప్రతి ఒక్క వృద్ధుడు, పెన్షన్ దారులకు సచివాలయం సిబ్బంది నేరుగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉంది. అయితే ఆ ఆదేశాలను క్షేత్రస్థాయిలోని సచివాలయం సిబ్బంది సక్రమంగా అమలు చేయడం లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను గురువారం టిడిపి నాయకులు సందర్శించారు. గూడూరు పట్టణ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను టిడిపి నాయకులు సందర్శించి అక్కడ పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులు, ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ పంపిణీ, సంక్షేమ పథకాల పంపిణీలలో వాలంటీర్లు పాల్గొనకూడదని పేర్కొని ఉండడంతో సచివాలయ వ్యవస్థలోని సిబ్బందితో పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు తాము పట్టణంలోని పలు సచివాలయాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయకుండా పెన్షన్ల పంపిణీ విధానాన్ని తెలుగుదేశం పార్టీ నిలిపివేసిందనే నెపాన్ని వైసీపీ నాయకులు వేసేందుకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇజ్రాయిల్ కుమార్, రహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేత పాఠశాలలో
ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను గురువారం ఘనంగా నిర్వహించారు. నేటి యువత విద్యార్థులు కురుకురే, లేస్, బింగో లాంటి ఆరోగ్యానికి హాని చేసే పదార్థాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా తల్లి బిడ్డలకు ఎన్ని రకాలైన ఆహార పదార్థాలను, పౌష్టికాహారాన్ని ఇవ్వవచ్చు అని తెలియజేసే విధంగా ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా నేటి కాలంలో జన్యు లోపాలతో, ఎసిడిటీతో బాధపడుతున్నారని, మనం ఇచ్చే పౌష్టికా హారం, బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకమైన పౌరులను అందించిన వాళ్ళం అవుతామని తెలియజేశారు. కనుక ప్రతి తల్లి విద్యార్థులకు పౌష్టి కాహారాన్ని అందజేయాలని పాఠశాల డైరెక్టర్ కాయం సుబ్బరామిరెడ్డి తల్లిదండ్రులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు రకరకాలైన ఆహార పదార్థాల ను పండ్లు, కూరగాయలు, పచ్చి కూరగాయలు లాంటి ఆవు నెయ్యితో చేసిన వంటకాలు అన్ని తీసుకొని వచ్చి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామ్.ఉమాసింగ్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర – గూడూరు : కలకత్తా – చెన్నై జాతీయ రహదారిపై గూడూరు పట్టణ పరిధిలోని పోటుపాలెం కూడలి వద్ద లారీ ఢీకొని పోటుపాలెం గ్రామానికి చెందిన ఏడుకొండలు (30) దుర్మరణం చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రూరల్ పోలీసులు ఏడుకొండలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నాడు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు : తీగల

విశాలాంధ్ర – గూడూరు : ఆశ్రయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకుల సేవలు అభినందనీయమని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ అన్నారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆశ్రయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రనీల్ తండ్రి జ్ఞాపకార్థం ఆశ్రయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆసు పత్రిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణా మన్నారు. ఈ కార్యక్ర మంలో ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు పేటేటి చంద్రనీల్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలలో మొక్కలు లేకపోవడమే వేడిమికి కారణం

విశాలాంధ్ర – పలమనేరు : పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నేషనల్ గ్రీన్ కోర్ సమావేశంలో భాగంగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర మరియు పలమనేరు మండల విద్యాశాఖ అధికారి లీలారాణి, ఎన్జీసి కోఆర్డినేటర్లు బాలచైతన్య, ప్రతాప్ మరియు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో తన 11176 వ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కాలుష్యం తగ్గించి మొక్కలను పెంచడమే భవిష్యత్ తరాలకు మంచిదని వక్తలు అన్నారు. పట్టణాలలో ఉష్ణోగ్రతల పెరగడానికి కారణం మొక్కలు లేకపోవడమే .కాబట్టి పట్టణాలలో మొక్కలు పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

అవ్వ తాతల పాపం టిడిపిదే

విశాలాంధ్ర- చిత్తూరు: పెన్షన్ల కోసం అవ్వ తాతలు సచివాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి తెలుగుదేశం పార్టీనే కారణమని వైసీపీ నేతలు జ్ఞాన జగదీష్, గాయత్రి దేవి, రాహుల్ రెడ్డి ఆరోపించారు. గురువారం చిత్తూరులోని వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తేదీ ఐదు గంటలకల్లా పెన్షన్లను వాలంటీర్ల ద్వారా నేరుగా పెన్షన్ దారులకు అందిస్తుండగా దీన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి అడ్డుకుందన్నారు. ప్రస్తుతం పెన్షన్ల కోసం వృద్ధులు వికలాంగులు మండే ఎండల్లో సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. వాలంటీర్లు మంచి పని చేస్తుండగా టిడిపి కుట్ర పన్ని వారిని అడ్డుకుందని ఆరోపించారు. 14 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకు ఇలాంటి ఆలోచన రాకపోగా నేడు రాజకీయ దుర్దేశంతో పెన్షన్ దారులను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి నేతల కార్యకర్తలు పాల్గొన్నారు.

గురునాధస్వామి అంకమ్మ దేవతల ఉత్సవం

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతర మూడవరోజు శ్రీ గురునాధస్వామి అంకమ్మ దేవతల ఉత్సవం గణాచారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానికులు ఒబ్బాయి శివకుమార్ ,గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. భారీ సంఖ్యలోభక్తులు పూజలను వీక్షించారు. తూర్పు కనుపూరు గ్రామం భక్తులతో కిట కిటలాడింది. ముత్యాలమ్మ ను మరియు పోలేరమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. మొక్కుబడులు సమర్పించారు. దేవాదాయధర్మా దాయశాఖ జిల్లా అధికారి మరియు జాతర ముఖ్య అధికారి పి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, గూడూరు డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాసబాబు పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహాణాదికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తమ సిబ్బంది సహకారంతో , ఆలయ దర్మకర్తలమండలి ఛైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, సభ్యులు చిన్నబ్బాయి చంద్రారెడ్డి, సాయిరెడ్డి, బాలు బాలాజీ ల మద్దతుతో, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలుగకుండా ముత్యాలమ్మ జాతరను విజయవంతం చేసారు.

తడలో నెలవల విజయశ్రీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర – తడ : సూళ్లూరుపేట శాసనసభ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయశ్రీ ప్రచారానికి ప్రజలు అడుగడుగునా నీరాజనాల పలికి బ్రహ్మానందం పట్టారు. తడ మండల టిడిపి అధ్యక్షులు మురళి రెడ్డి సారథ్యంలో ఈ ప్రచారం సాగింది .నెలవల విజయ శ్రీ జిందాబాద్.. సైకిల్ గుర్తుకే మన ఓట్లు.. చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని అగ్రహారం , బోడి లింగాలపాడు,అనపగుంట గ్రామాలలో మారుమ్రోగాయి. బోడిలింగాలపాడు లోని శివాలయం లో పూజల అనంతరం మంగళ వాయిద్యాలతో తడ మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సూళ్లూరుపేట శాసనసభ ఎన్డీఏ అభ్యర్థిని నెలవల విజయశ్రీ కి తడ కండ్రిగ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారవా హననం నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటూ తడ కండ్రిగ గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని తెలుసుకొని తడ మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో తరలివచ్చి అభ్యర్థి వెంట నడుస్తూ సైకిల్ గుర్తుకు ఓటేయమంటూ ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ ఎన్డీఏ అభ్యర్థిని నెలవల విజయశ్రీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కావాలంటే మనమందరం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి నీ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఏం మేలు జరుగుతుందో ఓటర్లకు చెప్పి అందరిని ఆకర్షిస్తున్నారు తిరుపతి పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి మాజీ మంత్రి పరసా వెంకటరత్నం , నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు టిడిపి నేతలు బొమ్మన పలని బొమ్మన శ్రీధర్ జనార్ధన్ రెడ్డి జీవ, సెల్వం ,ఏకాంబరం, కళా నిధి , నీలకంతం, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రవి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల రెవిన్యూ కాంప్లెక్స్ స్థలం కబ్జా

విశాలాంధ్ర –బాలాయపల్లి : మండల కేంద్రమైన బాలాయపల్లిలో రెవిన్యూ కార్యాలయానికి కూత వేటు దూరం లో వెంకటగిరి గూడూరు రహదారి పక్కనే పట్ట పగలు మిట్ట మధ్యాహ్నం ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఈ భూమి భవిష్యత్ అవసరాల నిమిత్తం ప్రభుత్వం మండల వ్యవస్థ ఏర్పడినప్పుడు మండల కాంప్లెక్స్ కింద సర్వే నెంబర్ 124-3 లో రెండు ఎకరాలు భూమి ని రిజర్వ్ చేసి ఉంచింది. అయితే అత్యంత విలువైన సుమారు రెండు కోట్లు విలువ చేసే రిజర్వ్ రెవిన్యు కాంప్లెక్స్ భూమిని యధేచ్చగా దురాక్రమణ చేస్తుంటే అడ్డు- కోవాల్సిన రెవిన్యు అధికారులు కళ్ళుండీ – కబోదుల్లా వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

భారీగా సిద్ధం సభకు వెళ్లిన ప్రజలు

విశాలాంధ్ర – దొరవారిసత్రం: నాయుడుపేట పట్టణ పరిధిలో గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన సిద్ధం సభకు దొరవారి సత్రం మండల పరిధిలోని గ్రామాల నుంచి బస్సులు, ఆటోల్లో, బైక్ లో, కారులలో భారీగా వెళ్లారు. సుళ్లురుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపుమేరకు దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకోలు, నెలబలి, పోలిరెడ్డిపాలెం, తల్లంపాడు, మినమలమూడి, నేలపట్టు, తనయాలి, బుదురు, తదితర గ్రామాలు నుంచి మూడు నుండి ఐదు బస్సులు చొప్పున వందలాది మంది వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు వెళ్లారు. మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, అనిల్ కుమార్, మణి, జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

నవోదయ విద్యాలయాలకు ఎంపిక అయిన 39 మంది విశ్వం విద్యార్థులు

విశాలాంధ్ర- తిరుపతి : జాతీయ స్థాయిలో 2024-2025 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో పీ.గంగా జైదీప్ రెడ్డి,వీ.లాస్య, ఎన్. లిఖిత,పీ. ఉదయ శ్రీ, జీ.లక్ష్మి శ్రీ,ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోష్ణ,ఏ.గౌతం కుమార్, ప్రవీణ్ ,హేమంత్,శసంక్,కేథన్ తదితరులతో పాటు 39 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా.ఎయన్. విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా జాతియ స్థాయిలొ జరిగే సైనిక్,నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు.

పారదర్శకపాలన అందిస్తాం: డా.థామస్

విశాలాంధ్ర - వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పారదర్శక పాలన అందిస్తామని జిడినెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా థామస్ అన్నారు.గురువారం మండలంలోని దేవరగుడిపల్లిలో రాజాజి ఆధ్వర్యంలో 50 మంది యువత డా థామస్ సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...టిడిపి అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అన్ని ఇంటివద్దకే చేరుస్తామని అన్నారు.డిప్యూటీ నారాయణ స్వామి మాటలే తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు.అందువల్లే ఆయన్ని నమ్మిన దళితులు అందరూ మోసపోయామని కాలనీలు మొత్తము టిడిపిలో చేరుతున్నారని అన్నారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి,నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి గురుసాల కిషన్ చంద్,క్లస్టర్ ఇంచార్జి లు మోహన్ మురళి, చెంగ్రాయ్ రెడ్డి,బియ్యం రవి, సుధాకర్,వెంకటాద్రి నాయుడు,బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనుమాస్పదంలో బాలుడు మృతి

విశాలాంధ్ర-చిత్తూరు : చౌడేపల్లి పట్టణం లోని బజారు వీధిలో గల బత్తలాపురానికి చెందిన హేమ కళ్యాణి స్థానిక సచివాలయం లో అగ్రికర్చల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తు తన చిన్న కుమారుడితో బజారు వీధిలో డోర్ నెంబర్ 4-114 టి.భానుప్రకాష్ వారి ఇంటిలో అద్దెకు కాపురం ఉంటున్నారు.. యధావిధిగా తన కుమారుడు సాయిరితేష్ (14) స్థానిక ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువు చున్నాడు.ఈ రోజు మద్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయం లో ఇంటిలోగల దూలపు కొక్కికి త్రాడుతో ఉరివేసుకుని మరణించాడు. హేమ కళ్యాణి మద్యాహ్నం బోజనానికి వచ్చితలుపులు తీయగా తన కుమారుడు కొక్కనికి వ్రేలాడుచున్నాడు.పోలీసులు తెలియజేశారు. మృతుడు వ్రేలాడుచున్న విధానము,మెడకు ఉన్న త్రాడు,భుజాన గల బ్యాగు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని మృతుని కుటుంబ సభ్యులు అంటున్నారు.హేమకళ్యాణి భర్త సహాదేవుడు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన వైస్ ఎంపీపీ, 100 కుటుంబాలు

రూ. 5 వేల కోట్లు దోచిన ఎమ్మెల్యే ఓటమి భయంతో మకాం మార్చిన వైనం.!

విశాలాంధ్ర- తిరుపతి : గంజాయి బ్యాచ్‌ను అడ్డుకున్న హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్ దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరాచక, కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా పని చేయాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ ఎంపీపీ సునీతా దామోదరం, 100 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆధ్వర్యంలో ఊర్జ రిసార్ట్స్ నుంచి భాకరాపేట గాంధీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత బాణాసంచా, డప్పుల మోతలతో హొరెత్తించారు. భాకరాపేట పురవీధులు పసుపు జెండాలతో రెపరెపలాడింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో పులివర్తి నాని మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ వారి అనుచరులు, వైసీపీ కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వైస్ ఎంపీపీ సునీత దామోదరం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ప్రజలకు సేవ చేయలేనప్పుడు పార్టీలో ఉండి కూడా ఉపయోగం లేదనుకుని వారు వైసీపీని వీడారన్నరు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక నాయకులు ద్వారా చిన్నగొట్టిగల్లు మండలంలోని 13 పంచాయితీల్లో సమస్యలు పరిష్కారిస్తానన్నారు. ఫించన్లు పంపిణీ చేయకపోవడంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. ఒక్కో సచివాలయంలో 10 నుంచి 15 మంది సిబ్బంది ఉన్నారు. వారి చేత ఎందుకు ఫించన్లు పంపిణీ చేయించలేదని ప్రశ్నించారు. ప్రజల అవసరాలు, సమస్యలు చూసి అధికారులు పరిష్కారించాలని కోరారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ లేకున్న తెలుగుదేశం పార్టీ సకాలంలో ఫించన్లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.

రెండు సార్లు దామలచెరువు మార్గం ద్వారా యాత్ర చేపట్టిన సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. మైనారిటీలు ఎక్కువుగా ఉన్న దామలచెరువులో సర్పంచ్ పదవి ఆ సామాజిక వర్గానికి కేటాయిస్తానని, కోల్డ్ స్టోరేజ్, మార్కెట్ నిర్మిస్తానని చెప్పి విస్మరించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులు ఎదిగారే తప్ప జెండా మోసిన కార్యకర్తలు అలాగే ఉండిపోయారని అన్నారు. 5 వేల కోట్లు అక్రమ ఆస్తులు కూడగట్టుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి ఓటమి భయంతో రెండు జిల్లాలు దాటి వెళ్లారని దుయ్యబట్టారు. చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ పోలీసులపై దాడికి పాల్పడితే తిరిగి హెడ్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఆ గంజాయి బ్యాచ్ చరిత్ర చూస్తే ఎస్పీ కి కూడా పరిస్థితి అర్థమవుతుందని అన్నారు. ఏ అధికారి కూడా ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గ కుండా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పులివర్తి నాని స్పష్టం చేశారు.రాక్షసుడుకి దూరంగా నిజాయితీపరుడుకి దగ్గరగా ఉందాం.రాక్షసుడుకి దూరంగా నిజాయితీపరుడుకి దగ్గరగా ఉందామని వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నేత మోహన్ అన్నారు. పులివర్తి నాని గెలిస్తే ప్రతి ఇంట్లో ఓ ఎమ్మెల్యే ఉన్నట్లేనని పేర్కొన్నారు. మన సమస్యలు తీరాలన్న నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న పులివర్తి నానితోనే సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో మండల వైస్ ఎంపీపీ సునీతతో పాటు దాము, మోహన్, జయరామయ్య, మురళి, బాలు, మురళి, కార్తీక్, ప్రభు, గురు, ముని, నాని, ఉదయ్, నీలు, ముని, శీను చట్టేవారి పాలెం పంచాయతీకి చెందిన ఎక్స్ ఎంపీపీ సోదరుడు వి నారాయణ, చంగల్ రాయులు, శంకర తదితరులు ఉన్నారు.

సిద్ధం సభలో సూళ్లూరుపేట సమస్యలు ప్రస్తావించిన సంజీవయ్య

సంజీవయ్యను పరిచయం చేసిన జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేటలో గురువారం నిర్వహించిన మేమంతా సిద్ధం ప్రచార సభలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సూళ్లూరుపేట నియోజకవర్గం సమస్యలను ప్రస్తావించారు. 2024 సంవత్సరంలో మరల జగనన్న ముఖ్యమంత్రి అవుతారని సంజీవయ్య అన్నారు. మరోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు సాగునీటి, తాగునీటి వరప్రసాధిని స్వర్ణముఖి నదిలో చెక్ డాం నిర్మాణాలు చేయాలని కోరారు. నాయుడుపేట పట్టణంలో తుమ్మూరు పంటకాలవ ఆధునీకరణ చేస్తే రైతులకు సాగునీరు సమస్య,పట్టణములలో ప్రజలకు డ్రైనేజీ సమస్య తీరుతుందని తెలిపారు.సభ వేదిక మీద జగన్మోహన్ రెడ్డి ప్రసంగించగా, ఆయనకు ముందు ప్రసంగించే అవకాశం సంజీవయ్యకు మాత్రమే దక్కింది. సంజీవయ్య తక్కువ సమయంలో నియోజకవర్గ ప్రజల సమస్యలను తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతుడు అయ్యాడు.సభ ఆశించిన దానికన్నా రెట్టింపు విజయవంతం కావడంతో, సంజీవయ్య ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సంజీవయ్య ప్రసంగం కొనసాగుతున్నంతసేపు ఆయన అభిమానులు హర్షద్వానాలు మిన్నునుంటాయి.

మాజీ ముఖ్యమంత్రిని కలసిన చౌడేపల్లి నాయకులు

విశాలాంధ్ర-చిత్తూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,ప్రస్తుత భారతీయ జనతా పార్టి,జనసేన,తెలుగుదేశం రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చౌడేపల్లి మీదుగా పుంగనూరుకు వెళ్తుండటం తో చౌడేపల్లి బి.జే.పి నాయకులు,తెలుగుదేశం నాయకులు,జనసేన నాయకులు బస్టాండ్ లో ఆయన్ను కలసి దుశ్సాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ కుమార్,పార్థసారధి,నాగిరెడ్డిపల్లి కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపించండి అభివృద్ధి చేస్తా... కురుగొండ్ల

టీడీపీలో చేరిన మన్నూరు ఉప సర్పంచ్

విశాలాంధ్ర -బాలాయపల్లి: రాబోయే ఎన్నికల లో తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వెంకటగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి సాయి ప్రియ అన్నారు. మండలం లోని మన్నూరు గ్రామం లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తనని గెలిపిస్తే యువత కి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మన్నూరు ఉప సర్పంచ్ వీరపు మోహన్ టీడీపీ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జి సత్యం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, తెలుగు యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, తాళ్లూరు ప్రసాద్ నాయుడు,నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల వెంకటేష్ గౌడ్, జడపల్లి కోటేశ్వరరావుగౌడ్,జయంపు కృష్ణా రెడ్డి,మద్దూరు కృష్ణ, ఎస్ సి సెల్ అధ్యక్షులు రాపూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి అమర్

విశాలాంధ్ర - వి.కోట: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సోదరులు ఉపవాస దీక్షలు చేపట్టే విషయం తెలిసిందే. అయితే ఉప వాస దీక్ష విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని జామియా మసీదు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజి మంత్రి ఎన్. అమర్నాథ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చ్కెర్మన్ రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ధీరజ్,మైనార్టీ నాయకులుఅఖిల్ అహ్మద్,ఇక్బాల్, రూహుల్లా, ఉమర్, అయాజ్, నాసిర్, యాసర్, నాయకులు లక్ష్మణ్, మురుగేష్, ముకుంద, సతీష్, అమర, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే వెంకటే గౌడ

విశాలాంధ్ర - పలమనేరు: పవిత్ర రంజాన్ మాస సందర్భంగా పలమనేరు మున్సిపాలిటీ కి సంబంధించిన 19వ వార్డు నందు ఎంబీస్ కాలనీ నందు ముస్లిం మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు"లో ఎమ్మెల్యే ఎన్ . వెంకటే గౌడ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆయన వెంట ముస్లిం సోదరులతో పాటు క్యాడిఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీ ఉగాది ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది.ఇందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత శ్రీ గోవిందరాజ స్వామివారి సన్నిధి, శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీ ఆండాల్ అమ్మవారు, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ పుండరికవల్లీ ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, అర్చక బృందం పాల్గొన్నారు.

మింట్‌కు 1,500 కిలోల వెండి పడగలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్ప దోష నివారణ పూజల్లో వినియోగించే 1,500 వెండి నాగపడగలను గురువారం హైదరాబాదు మింట్ కు తరలించారు. ఈ నాగపడగలను మింట్ లో కరగించి.. బార్లుగా తయారు చేసి మళ్లీ ముక్కంటి ఆలయానికి తీసుకురానున్నారు. ప్రత్యేక బందోబస్తు మధ్య ఈ వెండి నాగపడగలను హైదరాబాదుకు తీసుకెళ్లారు.

శిలాఫలకాలకు ముసుగు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఎట్టకేలకు శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు స్పందించారు. శిలాఫలకాలకు ముసుగు వేశారు. విశాలాంధ్రలో ఈ నెల 2వ తేదీన 'ఎన్నికల నిబంధనలు వర్తించవా..?' అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు స్పందించారు. ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద ఉన్న శిలాఫలకానికి ప్లాస్టర్ తో ముసుగు వేశారు.

కీచకున్ని విధుల నుంచి తొలగింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా భరద్వాజ తీర్థంలో ఉన్న కైలాస సదన్ యాత్రికుల వసతి గృహంలో కీచక పనులు చేస్తున్న పొరుగు సేవల ఉద్యోగిని విధుల నుంచి తొలగించారు. విశాలాంధ్రలో బుధవారం 'కైలాస సదన్ లో కీచకు డు' అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు తీవ్రంగా స్పందించారు. కీచకుని ఇకపై విధులకు రాకూడదని ఆదేశించారు. పవిత్ర స్థలంలో కీచకునిగా వ్యవహరించే ఉద్యోగిని విధుల నుంచి తొలగించడంతో అక్కడ పని చేసే సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం వెలుగులోకి తెచ్చిన విశాలాంధ్ర దినపత్రికను పలువురు అభినందించారు.

ఎన్నికల మార్గదర్శకాలకనుగుణంగా

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర - తిరుపతి : రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వారి విధులను అప్రమత్తంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తూ.చా తప్పకుండా నిర్వర్తించాలని ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంఛార్జి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు వారి బాధ్యతలపై, నామినేషన్ల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు.తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు ఎంతో బాధ్యతగా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎన్నికల విధులు గతంలో నిర్వర్తించిన అనుభవం ఉన్నా కూడా ప్రతిసారి కొత్తగా ఎన్నికలను చూడాలని, రిటర్నింగ్ అధికారి హ్యాండ్ బుక్ ఎన్నికల మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని తదనగుణంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఎలాంటి అలసత్వం ఉండరాదని ఎన్నికల నిర్వహణ ఒక టీం వర్క్ అని పూర్తి సమన్వయంతో విధులు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 18న సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉం టుందని సదరు కాపీని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాల యం నందు, ఏఆర్ ఓ, గ్రామపంచాయతీ, వార్డు సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాల్సి ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ రిక్వైర్మెంట్స్, ఈవీఎం లు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు కొరకు పూర్తి ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి సహాయ రిటర్నింగ్ అధికారి వారి పరిధిలోని ఎస్ హెచ్ ఓ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, అలాగే రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని డీఎస్పి తదితర పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయపరచుకొని చెక్ పోస్టు నందు సీజ్ చేసిన మొత్తం లిక్కర్ నగదు డ్రగ్స్ తదితర అంశాలపై వివరాలు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు సీజ్ చేసిన వాటిని సంబంధిత నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లు సంబంధిత రిటర్నింగ్ అధికారుల ద్వారా జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారికి పంపేలా ఒకే రకమైన సమాచారం అందుబా టులో ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 12వ తేదీన ఈవిఎం ర్యాండమైజేషన్ ఉంటుందని, సదరు స్ట్రాంగ్ రూమ్ వద్ద ఈవీఎం భద్రపరచు ప్రాంతంలో తగినంత బందోబస్తు ఉండేలా చూసుకోవాలని తెలి పారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజక వర్గస్థాయిలో త్వరలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తిస్థాయి అవగాహనతో చేపట్టా లని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపా యాల కల్పన నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో ఉండేలా సంబం ధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్నికలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి అందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓ లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి అదితి సింగ్, కిరణ్ కుమార్, నిశాంత్ రెడ్డి, నరసింహులు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సప్తవర్ణశోభితం కల్యాణ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 3 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందిం చారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, గార్డెన్ సూపరిం టెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన ఆధ్యాత్మిక గురువు 'స్వామి మిత్రానంద'

- మంచి ఆలోచనలే విజయ సోపానాలుగా స్వామీజీ ఉద్బోధ

విశాలాంధ్ర- సత్యవేడు:స్వామి చిన్మయానంద ప్రముఖ శిష్యులు, చెన్నైచిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువు స్వామిమిత్రానంద గురువారం శ్రీసిటీనిసందర్శించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి ,ప్రత్యేకతలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాలు,ఈ ప్రాంత అభివృద్ధిపై వాటి సానుకూల ప్రభావం గురించి వివరించారు.భారీ ఉద్యోగాల కల్పన, విద్య వైద్య మౌళిక సదుపాయాల పెంపు,ఈ ప్రాంతవాసుల జీవన ప్రమాణాల మెరు గుదల కోసంపరిశ్రమవర్గాలతోకలసి శ్రీసిటీ చేస్తున్న ప్రయత్నాలను తెలియ చేశారు.ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమల సీఈఓల సమావేశంలో పాల్గొన్న స్వామి మిత్రానంద,పదేళ్ల క్రితం తనగతపర్య టననుగుర్తుచేసు కుంటూ,శ్రీసిటీవేగవంతమైన పురోగతి,ఆర్థికంగా సామాజికంగాఈప్రాంతంలోవచ్చినఅనూహ్య మార్పులనుప్రశంసి ంచారు. విజయసాధనకు ఆత్మావ లోకనం, సంతృప్తి, ఆనం దంకీలకాంశాలుగాతన ప్రసంగంలో పేర్కొన్న ఆయన,వాటి ప్రాము ఖ్యతను వివరించారు.భగవద్గీతను ప్రస్తావిస్తూ, కృతజ్ఞతా హృద యంతో విజయం కోసంతమప్రయత్నాలనుకొనసాగించాలని పిలుపు నిచ్చారు .ఆలోచనలేచర్యలుగా మారుతాయన్నస్వామిజీ,మంచి ఆలోచనలతో శ్రద్ధగా పని చేయడం ద్వారా గొప్పఫలితాలు సాధిం చవచ్చనిపేర్కొన్నారు. శ్రీసిటీఆర్థిక కార్యకలాపాలు మరియు ఆధ్యాత్మికసాహి తీకార్యక్రమాలను ఉటంకిస్తూ, ఇది లక్ష్మీ నారాయణ నిలయంగా అభివర్ణించారు.తమ పని ఒత్తిడిని నిలువరించడానికి, విజయ ప్రయత్నాలను సమర్థవం తంగా కొనసాగించడానికి స్వామి మిత్రానంద సందర్శన తమకు ఎంతో స్ఫూర్తిదాయకం అంటూ పరిశ్రమ ప్రతినిధులు అభిప్రాయా లను వ్యక్తం చేశారు.స్వామిజీతో పరస్పర చర్చల ద్వారా తమ పలు సందేహాలనునివృత్తి చేసుకు న్నారు.పర్యటనలో భాగంగా స్వామి మిత్రానంద స్థానిక చిన్మయ విద్యాలయలో అదనపు భవన నిర్మాణం కోసం తలపెట్టిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీసిటీలో 2011లో ఏర్పాటైన చిన్మయ విద్యాలయలోప్రస్తుతం 1000కి పైగా విద్యార్థులు వున్నారు. స్కూల్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉతీర్ణత సాధించారు .అథ్లెటిక్స్ సహా పాఠ్యేతర అంశాల్లోనూ విద్యార్థులు రాణిస్తున్నారు. చిన్మయ మిషన్ ట్రస్టీ ఓ.వి.నంబియార్, విద్యా సంచాలకులు సత్య మూర్తి,కరస్పాండెంట్లుఉమాకళ్యాణం,గీతామీనన్‌స్వామీజీ పర్యటనలో ఉన్నారు.